క్లుప్తంగా

వృద్ధులకు వైద్యపరీక్షలు



పొదలకూరు : మండలంలోని తాటిపర్తి సమీపం లో ఉన్న హనూ వృద్ధాశ్రమంలో మహ్మదాపురం పీహెచ్‌సీ వైద్యాధికారి ఎం రమేష్ ఆధ్వర్యంలో శనివారం వైద్యశిబిరం నిర్వహించారు. ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంలో భాగంగా వృద్ధులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అం దజేశారు. వైద్యారోగ్య అధికారులు రవికుమార్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

వేసవిలో ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలి



ఇందుకూరుపేట: వేసవిలో వడదెబ్బ బారిన పడ కుండా ప్రతిఒక్కరూ ఆరోగ్య జాగ్రత్తలు తీసుకోవాలని జగదేవిపేట పీహెచ్‌సీ వైద్యాధికారి సుచిత్ర సూచించారు. మండలం లోని ఇందుకూరుపేట-1 సచివాలయం పరి ధిలో ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. 82 మందికి వైద్యప రీక్షలు నిర్వహించు మందులు పంపిణీ చేశారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులు, గర్భిణులు, బాలింతలను పరీక్షించారు. వేసవిలో తీసుకోవాల్సిన ఆరోగ్యజాగ్రత్తలను సూచిం చారు. పీహెచ్‌సీ సూపర్‌వైజర్ ఎస్కే సుజ, ఏఎన్ ఎం హస్నా, ఎంఎల్‌పీహెచ్‌పీ అనూష, తదిత రులు పాల్గొన్నారు.

వలంటీర్లకు సన్మానం



వెంకటాచలం: మండలంలోని కాకుటూరు సచి వాలయంలో వలంటీర్లకు వందనం కార్యక్ర మాన్ని శనివారం నిర్వహించారు. సేవారత్న పుర స్కారం పొందిన గుమ్మడి మంజులతో పాటు సేవామిత్ర పురస్కారాలు పొందిన 8మంది వలంటీర్లను శాలువాలతో సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి ఏఎస్‌ఓ కృష్ణంరాజు, పంచాయతీ కార్యదర్శి రవి చంద్ర, సర్పంచ్ డబ్బుగుంట వెంకమ్మ, సచివా లయ కన్వీనర్లు కుంకాల శ్రీలత, బండి సుధాకర్, గుంజి శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

రేపు ఉచిత మెగా వైద్య శిబిరం



మనుబోలు: శ్రీ సేవానాథం ట్రస్ట్ ఆధ్వర్యంలో మనుబోలులోని బాలుర వసతిగృహంలో సోమవారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు ఆ ట్రస్ట్ సభ్యులు తెలి పారు. శనివారం వారు మనుబోలులో కరప త్రాలు పంపిణీ చేస్తూ ప్రచారం చేశారు. నెల్లూరు నారాయణ ఆస్పత్రి వైద్యులు బీపీ, షుగర్, ఎముకలు సంబంధిత వ్యాధులకు వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మం దులు పంపిణీ చేస్తారని తెలిపారు.

జగనన్నకు చెబుదాంపై స్పందన రేపట్నుంచి

కొడవలూరు: మండల పరిషత్ కార్యాలయం లో ఈ నెల 5 నుంచి ప్రతిసోమవారం జగన న్నకు చెబుదాం స్పందన కార్యక్రమం జరుగు తుందని తహసీల్దార్ రమాదేవి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజాసమస్యల పరిష్కా రానికి ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1.30 గంట వరకు నిర్వహించే స్పందన కార్య క్రమానికి మండలాధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని కోరారు. మండల ప్రజలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని సమ స్యలను పరిష్కరించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

నేత్రదానం



లలితమ్మ(ఫైల్)

కొడవలూరు: మండలం లోని యల్లాయపాళేనికి చెందిన గునపాటి లలి తమ్మ(70) గుండెపో టుతో శనివారం మృతి చెందారు. ఆమె నేత్రాలను విడవలూ రుకు చెందిన మన సేవా సంస్థ ద్వారా నెల్లూరు ప్రభుత్వ ఆస్ప త్రికి దానం చేశారు. ప్రభుత్వ వైద్యశాల వైద్యులు ప్రీతి, మీనాక్షి, టెక్నీషియన్లు లోకేష్, బాలాజీలు ఆమె నేత్రాలను సేకరించారు.

రూ.15లక్షలతో సీసీరోడ్డు నిర్మాణం



కోవూరు: పోతిరెడ్డి పాళెంలో రూ.15 లక్షలతో సీసీరోడ్డు నిర్మాణానికి సర్పం చ్ నలుబోలు శ్రీవాణి శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీసీరోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి ప్రత్యేక చొరవతో ఎంపీ నిధులు రూ.15 లక్షలు మంజూరు చేయిం చారని తెలిపారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నలుబోలు సుబ్బారెడ్డి, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

రైతు నేస్తాలు ఆర్‌బీకేలు

విత్తనం నుంచి విక్రయం వరకు భరోసా
- అన్నదాతలకు అవసరమయ్యే సేవలన్నీ ఒకేచోట
- విత్తనాలు, ఎరువులు ఇంటి ముంగిటకే సరఫరా
- బీమా నుంచి పంట నమోదు వరకు ఎన్నో సేవలు
- ఆర్‌బీకేలతో వ్యవసాయ రంగంలో సమూల మార్పులు



ఆర్‌బీకేలో రైతులకు అవగాహన కల్పిస్తున్న వ్యవసాయశాఖ సిబ్బంది



రైతులకు విత్తనాలను పంపిణీ చేస్తున్న ఆర్‌బీకే సిబ్బంది

పొదలకూరు : మండలంలో 23 సచివాలయాలు ఉండగా, వాటికి అనుసంధానంగా 19 ఆర్‌బీకేలు పనిచేస్తున్నాయి. పొదలకూరులో నాలుగు సచివా లయాలకు గానూ ఒకే ఆర్‌బీకే పనిచేస్తోంది. వైఎ స్సార్‌సీపీ ప్రభుత్వం నవరత్నాల్లో భాగంగా ఏర్పాటు చేసిన రైతుభరోసా కేంద్రాల ప్రధాన లక్ష్యం పంట ఉత్పత్తులను పెంచడం, సాగులో నష్టాలను తగ్గించడం. అందుకు అనుగుణంగా రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువుల నుంచి పంటల ఉత్పత్తుల విక్రయం వరకు అన్ని రకాల సేవలను అందిస్తూ ఆర్‌బీకేలు సాగులో రైతులకు నేస్తాలుగా మారాయి.

రైతులకు అందుబాటులో అన్ని రకాల సేవలు

ప్రభుత్వం రైతుభరోసా కేంద్రాలు ద్వారా రైతులకు అవసరమైన అన్ని రకాల సేవలను అందిస్తోంది. నాణ్యమైన విత్తనాలు, ఎరువులను వారి ఇంటి ముంగిటకే అందిస్తోంది. గతంలో రైతులు విత్త నాలు, ఎరువుల కోసం మండల కేంద్రాలకు పరు గులు తీయాల్సి వచ్చేది. సొసైటీల వద్ద గంటల తరబడి క్యూల్లో పడిగాపులు పడాల్సి వచ్చేది. ప్రస్తుతం ఆర్‌బీకేల ఏర్పాటుతో రైతులకు వ్యయప్ర యాసలు తప్పాయి. రైతులు ఆర్‌బీకేలోని కియో స్కులో నమోదు చేసుకుని నగదు చెల్లిస్తే బహిరంగ మార్కెట్ కన్నా తక్కువ ధరకే నాణ్యమైన విత్తనాలు, ఎరువులు రైతుల ఇంటి ముంగిటకు చేరవేస్తోంది. పంట ఉత్పత్తులను సైతం ఆర్‌బీకేల ద్వారా కొనుగోలు చేస్తూ రైతులకు గిట్టుబాటు ధరలు కల్పిస్తోంది. వ్యవసాయ యాంత్రీకరణను ప్రోత్సహిస్తూ రైతు గ్రూపులకు సాగులో అవసర మైన ట్రాక్టర్లు, వరికోత మెషిన్లు, తదితర యంత్ర పరికరాలను రాయితీపై అందజేస్తోంది. కొత్తగా పురుగు మందులను సైతం అందజేయనున్నట్లు అధికారులు చెబుతున్నారు. దీంతో సాగులో వ్యయప్రయాసలు తప్పాయని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

పంటల సాగుపై రైతులకు అవగాహన

ఆర్‌బీకేల ద్వారా రైతులకు పంట సాగుపై క్షేత్రస్థా యిలో అవగాహన కల్పిస్తున్నారు. వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారులు ఆర్‌బీకేల్లో అవగాహన సదస్సులు నిర్వహించడంతో పాటు క్షేత్ర సంద ర్శన ద్వారా రైతులకు సూచనలు, సలహాలు అం దిస్తూ సాగులో అండగా నిలుస్తున్నారు. ఆర్‌బీకేల పరిధిలో అపరాలతో పాటు తృణ ధాన్యాల సాగును ప్రోత్సహిస్తోంది. ఇందుకోసం రైతులకు విత్తనాల కిట్లను పంపిణీ చేస్తోంది. మండంలోని దుగ్గుంట ఆర్‌బీకే పరిధిలోని రామాపురం, కొనగ లూరు, పెదరాజుపాళెం గ్రామాల్లో రబీలో వ్యవసా యశాఖ అధికారులు ప్రయోగాత్మకంగా మేలైన వ్యవసాయం కార్యక్రమం చేపట్టారు. రైతులకు సేంద్రీయ సాగుపై అవగాహన కల్పించి ఎరు వులు, పురుగుమందులను తక్కువ మోతాదులో వినియోగించి పంటలు పండించారు. ఈ పద్ధతిలో వరి పండించిన రైతులు ఎకరాకు రూ.4 వేలు సాగుఖర్చులు తగ్గినట్లు తెలిపారు.

వ్యవసాయ యాంత్రీకరణకు ప్రోత్సాహం



వైఎస్సార్ యంత్ర సేవా పథకం ద్వారా వ్యవసాయ పరికరాలు పొందిన రైతు గ్రూపు.

ఈ ఫొటోలో వ్యవసాయ పరికరాలు అందుకుం టున్న రైతులు ముత్తుకూరు మండలం డమ్మా యపాళేనికి చెందిన వారు. శ్రీరామ్ గ్రూపుగా ఏర్పడి నారికేళపల్లి రైతుభరోసా కేంద్రం ద్వారా వైఎస్సార్ యంత్ర సేవా పథకానికి దరఖాస్తు చేసుకున్నారు. రూ.12.96 లక్షల విలువైన ట్రాక్టర్, గడ్డిమెషిన్, రొటోవేటర్, తదితర వ్యవ సాయ పరికరాలను రాయితీపై పొందారు. రైతు లందరూ కలిసి రూ.6.38 లక్షల నగదు చెల్లిం చగా, బ్యాంకు నుంచి మరో రూ.6.38 లక్షలు రుణం పొందారు. ప్రభుత్వ రూ.3.97 లక్షలు రాయితీని అందించింది. ప్రస్తుతం వ్యవసాయ పనుల సమయంలో యంత్ర పరికరాల ద్వారా రైతులు తమ పొలంలో సునాయాసంగా సేద్యం చేసుకోవడంతో పాటు ఇతర రైతులకు అద్దెకు ఇస్తూ ఆదాయాన్ని పొందుతున్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో వ్యవసాయం పండగగా మారిందని రైతులు ప్రశంసిస్తున్నారు.

–ముత్తుకూరు



ఈయన పేరు వెన్నపూస దయాకర్ రెడ్డి. కల్యాణపురం గ్రామానికి చెందిన రైతు. గత ఖరీఫ్‌లో వ్యవసాయాధికారులు బిరదవోలు రైతుభరోసా కేంద్రానికి అనుసం ధానిస్తూ ఆయనతో మినుములో అంతర్‌పం టగా కంది సాగు చేయించారు. అందుకోసం కం ది విత్తనాలను సైతం ఉచితంగా అందజేశారు. ఏఓ వాసు, గ్రామ వ్యవసాయ సహాయకుల సూచనలు, సలహాలతో కందిలో మంచిదిగు బడి సాధించారు. మినుము సాగులో నష్టం వచ్చినా అంతర్‌పంటగా సాగుచేసిన కంది పం టతో నష్టాన్ని పూడ్చుకుని లాభాలు గడించి నట్టు ఆయన వెల్లడించారు.



ఈయన పేరు మలిరెడ్డి గోపాల్‌రెడ్డి. మొగ ళ్లూరు గ్రామానికి చెం దిన రైతు. గతంలో పొదలకూరుకు వచ్చిన ఎరువులను ఆటోల్లో తరలించుకుని వెళ్లేవారు. మొగళ్లూరులో ఆర్‌బీకే ఏర్పాటుతో ఇప్పుడు అలాంటి కష్టాలు లేవంటు న్నారు. ఆర్‌బీకే ద్వారా కావాల్సిన ఎరువులను ఇంటి ముంగిటే పొందుతున్నట్టు తెలిపారు. ఫలితంగా ఆటోల బాడుగ, శ్రమ లేకుండాపో యిందని, ఆర్‌బీకేలు రైతు నేస్తాలుగా మారాయని ఆనందం వ్యక్తం చేశారు.

ఆర్‌బీకేలతో రైతులకు ప్రయోజనం



ఆర్‌బీకేలతో రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరుతోంది. విత్త నాలు, ఎరువులు, పురుగు మందులతో పాటు వ్యవసాయ పరికరాలను ఇంటి ముంగి టకే అందజేస్తున్నాం. ఆర్‌బీకేల్లోని వీఏఏలు రైతులకు సాగులో అండగా నిలుస్తున్నారు.

–ఏ వాసు, ఏఓ, పొదలకూరు.

చిన్నారుల జనన ధ్రువీకరణలు సులభతరం



చిన్నారులకు జనన ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్న డీఎల్‌డీఓ కనకదుర్గాభవాని

కొడవలూరు: కలెక్టర్ చొరవతో చిన్నారుల జనన ధ్రువీ కరణలు సులభతరమయ్యాయని కావలి డీఎల్‌డీఓ కనకదుర్గాభవాని పేర్కొన్నారు. మండలంలోని నార్తురాజుపాళెం సచివాలయంలో చిన్నారులకు జనన ధ్రువీకరణ పత్రాలను శనివారం ఆమె పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జనన ధ్రువీకరణ పత్రాలు ఎలా పొందాలో తెలియక ఎంతో మంది చిన్నారుల విషయంలో తల్లిదండ్రులు ఇబ్బం దులు పడుతున్నారన్నారు. జిల్లాలో 25 వేల మంది వరకు చిన్నారులు జనన ధ్రువీకరణ పత్రాలు పొం దాల్సి ఉందన్నారు. జనన ధ్రువీకరణ పత్రాలు లేని కారణంగా పిల్లలకు ఆధార్ కార్డులు తీసుకోలేని పరిస్థితి నెలకొందన్నారు. ఈ సమస్యను తీవ్రంగా పరి గణించిన కలెక్టర్ జనన ధ్రువీకరణ పత్రాల మంజూ రును సులభతరం చేశారని చెప్పారు. అంగన్‌వాడీ కార్యకర్త, మహిళా పోలీస్, వెల్ఫేర్ అసిస్టెంట్, ఏఎన్ ఎంల సమన్వయంతో జనన ధ్రువీకరణలు లేని చిన్నా రులను గుర్తించి వారికి మంజూరు చేయాలని ఆదేశిం చారని తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రుల్లో పిల్లలు జన్మించి ఉంటే వారు ఇచ్చే నమోదు పత్రానికి తల్లిదండ్రుల ఆధార్‌ను జోడించి సచివాలయంలో అం దజేయడం ద్వారా జనన సర్టిఫికెట్‌ను మంజూరు చేస్తారని చెప్పారు. జనన ధ్రువీకరణ పొందిన పిల్ల లకు వెంటనే ఆధార్ చేయించే బాధ్యతను సచివాలయ సిబ్బంది తీసుకోవాలన్నారు. కొడవలూరు మండలం లో 1000 మంది చిన్నారులు జనన ధ్రువీకరణలు పొందాల్సి ఉందని చెప్పారు. చిన్నారులను గుర్తించి జనన ధ్రువీకరణలు ఇప్పించాల్సిన బాధ్యత తీసుకో వాలన్నారు. ఎంపీడీఓ పీ సుబ్రహ్మణ్యం, పంచాయతీ కార్యదర్శి జీ జాలయ్య, ఏసీడీపీఓ ఎస్ అరుణ, సూప ర్‌వైజర్ టీ నాగభూషణమ్మ, మహిళా పోలీసు కే పద్మ జ, వెల్ఫేర్ అసిస్టెంట్ టీ వెంకయ్య, డిజిటల్ అసిస్టెం ట్ జే ప్రసాద్, వీఏఏ డీ శ్రీశివజ్ఞాన, ఇంజినీరింగ్ సహా యకులు టీ వెంకటేష్ పాల్గొన్నారు.

నేడు గడప గడపకు మన ప్రభుత్వం

బుచ్చిరెడ్డిపాళెం : నగర పంచాయతీ పరి ధిలోని 9వ వార్డులో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఆదివారం నిర్వ హించనున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల, పట్టణ కన్వీనర్లు చెర్లో సతీష్‌రెడ్డి టంగుటూరు మల్లికార్జున్‌రెడ్డి శనివారం తెలిపారు. ఉదయం 7 గంటల నుంచి జరిగే కార్యక్రమం లో ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి పాల్గొని ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తారని చెప్పారు. మండలాధికారులు, నాయకులు పాల్గొనాలని కోరారు.

నేడు మంత్రి కాకాణి పర్యటన

వెంకటాచలం: రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి నిడిగుంటపాళెంలో ఆది వారం పర్యటించనున్నట్లు వైఎస్సార్‌సీపీ జిల్లా అధికార ప్రతినిధి మందల వెంకటశే షయ్య శనివారం తెలిపారు. ఉదయం 10 గం టలకు నిడిగుంటపాళెం జెడ్పీ ఉన్నత పాఠ శాల వద్దకు చేరుకుని ఎన్‌ఆర్‌ఐ ననమాల ప్రేమసాగర్‌రెడ్డి సహకారంతో శంకర నేత్రా లయ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్యశిబిరాన్ని మంత్రి కాకాణి ప్రారంభి స్తారని చెప్పారు.

కృష్ణపట్నంపోర్టులో డీఏపీ దిగుమతి



పోర్టులో డీఏపీ దిగుమతి చేస్తున్న దృశ్యం

ముత్తుకూరు: ఆదాని కృష్ణపట్నంపోర్టు ద్వారా డీఏపీ దిగుమతి జరుగుతున్నట్టు పోర్టు ఉన్నతోద్యోగి ఒకరు శనివారం తెలిపారు. కోస్‌మోస్ అనే నౌక ద్వారా 27,210 టన్నుల డీఏపీ దిగుమతి చేస్తు న్నారు. మరో వైపు కేప్ ప్రొటిస్ నౌక నుంచి 1.65 లక్షల టన్నులు, డెక్కన్ ప్రైడ్ నౌక నుం చి 74,300 టన్నుల బొగ్గు దిగుమతి చేస్తున్నారు. అలాగే గోల్డన్ లీఫ్ నౌక ద్వారా 27వేల టన్నుల మొక్కజొన్నలను ఎగుమతి చేస్తున్నట్లు వివరించారు.

రెవెన్యూ సమస్యలను త్వరగా పరిష్కరించాలి



మాట్లాడుతున్న కాకాణి గోవర్ధన్‌రెడ్డి

- మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

నెల్లూరు(పొగతోట): రెవెన్యూ సమస్యలను త్వరిత గతిన పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని రాష్ట్ర వ్యవ సాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పేర్కొ న్నారు. సర్వేపల్లి నియోజకవర్గ తహసీల్దార్లతో సమా వేశాన్ని నగరంలోని జెడ్పీ కార్యాలయంలో కలెక్టర్ హరినారాయణన్, జేసీ కూర్మనాథ్‌తో కలిసి మంత్రి శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గడప గడపకూ మన ప్రభుత్వం కార్య క్రమంలో భాగంగా నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో పర్యటించానని, ఈ క్రమంలో రెవెన్యూకు సంబంధించిన సమస్యలు తన దృష్టికి అధికంగా వచ్చాయని చెప్పారు. అసైన్డ్ భూములకు సంబంధిం చి పార్టీలతో సంబంధం లేకుండా భూమిపై ఉన్న వారు.. సాగు చేసుకునే వారికి పట్టాలను నిబంధనల మేరకు ఇవ్వాలని సూచించారు. అసైన్డ్, ఇనామ్ భూమల విషయంలో అవసరమైన చర్యలు చేప ట్టాలని తెలిపారు. నీటిపారుదల భూముల విష యంలో ప్రత్యేక దృష్టి సారించాలని, మిగిలిన చుక్కల భూముల విషయంలో అధిక ప్రాధాన్య మిచ్చి ప్రతిపాదనలను పంపాలన్నారు. రైతులను ఇబ్బందులు పెట్టకుండా భూములకు నష్టపరిహా రాన్ని చెల్లించాలని సూచించారు. పక్క గ్రామాల్లో ఇచ్చిన రేట్లను దృష్టిలో ఉంచుకొని పరిసర గ్రామాల రైతులనూ అనువుగా ఇవ్వాలని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో అలసత్వం వహిస్తే ఆ ప్రభావం ప్రజాప్రతినిధులు, ప్రభుత్వంపై పడుతుం దని, చేయగలిన పనులను త్వరగా పరిష్కరించాలని కోరారు. నిబంధనలకు విరుద్ధంగా ఉండే పనులు చేయమని తాను అడగబోనని స్పష్టం చేశారు. కాగా మంత్రి సూచనల మేరకు రెవెన్యూ సమస్యలపై ప్రతి పాదనలను తన కార్యాలయానికి నెల్లో పంపాల్సిం దిగా తహసీల్దార్లను కలెక్టర్ ఆదేశించారు. నీటి, డొం క, వాగు పొరంబోకు భూములను మినహాయించి మిగిలిన వాటికి ప్రతిపాదనలను పంపాలని తెలి పారు. ఆర్డీఓ మలోల, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా పోలేరమ్మ జాతర



పోలేరమ్మను దర్శించుకున్న ఎంపీ బీద, ఎమ్మెల్యే నల్లపరెడ్డి



ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన విద్యుద్దీపాలంకరణ

విడవలూరు(కోవూరు): మండలంలోని ఊటుకూరు పెద్దపాళెంలో గత నాలుగు రోజులుగా పోలేరమ్మ జాతరను అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా శనివారం ఉదయం విశేషాభిషే కాలు, పూజలు నిర్వహించారు. అర్ధరాత్రి వేళ పోలేర మ్మను విశేషంగా అలంకరించి గ్రామోత్సవం నిర్వ హించారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా జబ ర్దస్త్ కళాకారులతో పాటు ప్రముఖ నృత్య కళాకా రులతో ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. కాగా మూడేళ్ల తరువాత పోలేరమ్మ జాతరను నిర్వహించడంతో ఊటుకూరు పెద్దపాళెంలో పండగ వాతావరణం నెల కొంది. పోలేరమ్మ ఆలయం నుంచి దాదాపు 2 కి.మీ మేర విద్యుద్దీపాలంకరణతో పాటు భారీ అమ్మవారి కటౌట్లు ఏర్పాటు చేశారు. జాతరను మేకల పోలయ్య. ఎంపీటీసీ సభ్యులు అక్కయ్యగారి రాములు, వైఎస్సా ర్సీపీ నాయకులు కొండూరు శ్రీనివాసులు, కొండూరు పోలయ్య (పెద్దకాపు) అక్కయ్యగారి ఆనందరావు, శ్రీహరికోట తిరుపతి, రాంబాబు, రాములు, రామ స్వామి, పిచ్చయ్య, ఏడుకొండలు, పోలయ్య, నరసిం హం, వెంకటేశ్వర్లు, తాతయ్య,, రాములు, పోలిరెడ్డి, తదితరులు పర్యవేక్షించారు.

పోలేరమ్మ ఆశీర్వాదంతో ఆత్మీయ కలయిక

పోలేరమ్మ జాతర మహోత్సవంలో ఎంపీ బీద మస్తా న్‌రావు, ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి శని వారం రాత్రి పాల్గొన్నారు. పోలేరమ్మను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎం పీ బీద మాట్లాడుతూ ఊటుకూరు పెద్దపాళెంలో దశా బ్దాల కాలం నుంచి పోలేరమ్మ జాతరను ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నారన్నారు. రాజకీ యాలు, కుల,మత తారతమ్యాలు లేకుండా అందరూ కలిసికట్టుగా జాతరను నిర్వహించుకోవడం అభినం దనీయమన్నారు. అనంతరం జాతరకు హాజరైన ప్రజాప్రతినిధును గ్రామ కాపులు, గ్రామ పెద్దలు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆప్కాఫ్ చైర్మన్ కొండూరు అనిల్‌బాబు, డీసీఎంఎస్ చైర్మన్ వీరి చలపతి, డీఏఏబీ చైర్మన్ నిరంజన్‌బాబురెడ్డి,జెడ్పీటీసీ తుమ్మల లక్ష్మయ్య, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ గోవర్ధన్‌రెడ్డి, గౌరవాధ్యక్షుడు నవీన్‌కుమార్‌రెడ్డి, ఏఎం సీ మాజీ చైర్మన్ అచ్యుత్‌రెడ్డి, పార్టీ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి బెజవాడ వంశీకృష్ణారెడ్డి, ఆవుల వాసు, తదితరులు పాల్గొన్నారు.

పొదుపుతో ఆర్థిక భద్రతకు బాటలు



ర్యాలీ నిర్వహిస్తున్న వైకేపీ సిబ్బంది

కోవూరు: ప్రతి మహిళ పొదుపు సంఘంలో చేరి కుటుంబ ఆర్థిక భద్రతకు బాటలు వేసుకోవాలని డీఆర్డీఏ ఐపీడీపీఎం కామాక్షి కోరారు. కోవూరులోని కొత్తూరు కాలనీలో పొదుపు సంఘాల సభ్యులతో శనివారం ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సం దర్భంగా ఆమె మాట్లాడుతూ పొదుపు సంఘాల సభ్యులు క్రమం తప్పకుండా ప్రతినెలా సమావేశమై సంఘ లావాదేవీలను సమీక్షించుకోవాలని సూచిం చారు. పొదుపు సంఘ లావాదేవీలపై పూర్తిస్థా యిలో అవగాహన పెంచుకోవాలన్నారు. బ్యాంకు ఖాతా ఉన్న ప్రతిఒక్కరూ ప్రధాన మంత్రి జీవనజ్యోతి బీమా యోజన సురక్ష పథకాన్ని సద్విని యోగం చేసుకోవాలన్నారు. ఎస్సీ, ఎస్టీ మహిళలు పొదుపు సంఘంలో సభ్యులుగా ఉండాలన్నారు. బ్యాంకు లింకేజీ రుణాలు తీసుకున్న సమయంలో బీమా విషయంలో జాగ్రత్త వహించాలన్నారు. ఏదైనా ప్రమాదం జరిగి మహిళ చనిపోయిన తరు వాత ఇబ్బందులు ఎదుర్కోవడం కన్నా ముందు గానే బీమా విషయంలో జాగ్రత్త వహించాలన్నారు. అనంతరం కాలనీ పరిసర ప్రాంతాల్లో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఏపీఎం వెంకటస్వామి, సీసీలు, వీఓఏలు తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటుపై అప్రమత్తంగా ఉండాలి



ఎన్‌సీసీ క్యాడెట్లకు అవగాహన కల్పిస్తున్న 108 సిబ్బంది

కొడవలూరు: గుండెపోటుపై ప్రతిఒక్కరూ అప్రమ త్తంగా ఉండాలని 108 టెక్నీషియన్ డోలా మనోహర్ సూచించారు. నార్తురాజుపాళెంలోని శ్రీ వెంకటేశ్వర ఇంజినీరింగ్ కళాశాలలో జరుగుతున్న ఎన్‌సీసీ శిక్షణ శిబిరంలో భాగంగా ఎన్‌సీసీ క్యాడెట్‌లకు గుండె పోటు వచ్చిన సమయంలో తీసుకోవాల్సిన జాగ్ర త్తలు, ప్రాథమిక చికిత్సపై శనివారం అవగాహన కలి ్పంచారు. ఈ సందర్భంగా డోలా మనోహర్ గుండె పోటు సంభవించిన సమయంలో తీసుకోవల్సిన జాగ్రత్తలను ప్రయోగాత్మకంగా వివరించారు. కొడవ లూరు పీహెచ్‌సీ వైద్యాధికారి బాలచంద్రబాబు క్యాడెట్‌లకు ఆరోగ్య పరీక్షలు చేసి ఆరోగ్య పరిరక్ష ణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచించారు. లెఫ్టి నెంట్ కమాండింగ్ ఆఫీసర్ వినయ్ రామచంద్రన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎన్‌సీసీ అధికారులు జీ నరేంద్రబాబు, సీవీ నాగరాజు, ఎస్ విద్యాసాగర్, కే మస్తానయ్య, ఎన్‌సీసీ సిబ్బంది సూరజ్ బగేల్, శివప్రసాద్, వెంకటేష్ రాథోడ్, సీలో ఎ, అరుణ్‌శర్మ, రామన్ పాల్గొన్నారు.

గంగపట్నంలో భక్తజన కోలాహలం



కల్యాణోత్సవానికి ముస్తాబైన ఆలయం



కల్యాణోత్సవాన్ని తిలకించేందుకు వచ్చిన భక్తులు

ఇందుకూరుపేట: ప్రముఖ పుణ్యక్షేత్రమైన గంగపట ్నంలో శనివారం రాత్రి భక్తజన కోలాహలం నెలకొం ది. గంగపట్నంలో జరుగుతున్న చాముండేశ్వ రిదేవి బ్రహ్మోత్సవాల్లో ప్రధాన ఘట్టమైన కల్యాణ ోత్సవం ఆదివారం వేకువన నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో కల్యాణోత్సవాన్ని తిలకించేందుకు జిల్లా నలుమూలల నుంచి తరలివచ్చిన భక్తులతో పాటు గ్రామస్తుల బంధువులు,స్నేహితులతో గ్రామం కోలాహలంగా మారింది. కల్యాణోత్సవం సందర్భంగా అమ్మవారికి ప్రత్యేకంగా పూలంగిసేవ నిర్వహించారు. ఉభయకర్తలుగా పాట్టేపాళేనికి చెం దిన సుధాకర్ జ్ఞాపకార్థంగా సతీమణి పద్మమ్మ,కు మారులు వ్యవహరించారు.

కల్యాణోత్సవానికి సర్వం సిద్ధం

చాముండేశ్వరిదేవి, త్రిశూలేశ్వరస్వామి కల్యాణోత్స వానికి ఆలయ నిర్వాహకులు సర్వం సిద్ధం చేశారు. ఆలయ సిబ్బంది భక్తుల కోసం ప్రత్యేక క్యూలైన్లు, చలువ పందిళ్లు ఏర్పాటు చేశారు. కల్యాణోత్సవాన్ని తిలకించేందుకు భక్తులు రాక శనివారం సాయం త్రం నుంచే మొదలైంది. వివిధ ప్రాంతాల నుంచి తరలి వచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. అమ్మవారి కల్యాణోత్సవ సమయంలో వివాహం చేసుకునేందుకు నూతన వ ధూవరులు, వారి బంధువులు సైతం ఆలయానికి చేరుకున్నారు. దీంతో ఆలయ ప్రాంగణం ప్రత్యే కతను సంతరించుకుంది.

భారీ బందోబస్తు

చాముండేశ్వరి కల్యాణోత్సవానికి భక్తులు పెద్ద సం ఖ్యలో గంగపట్నం చేరుకున్న నేపథ్యంలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీ సులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. కోవూరు సీఐ కే రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్సై వెంకటరాజేష్ తెలిపారు.

హెడ్ కానిస్టేబుళ్ల బదిలీ

మనుబోలు: స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఐదేళ్ల విధులు పూర్తి చేసు కున్న పలువురు హెడ్‌కానిస్టేబుళ్లను బదిలీ చేస్తూ ఎస్పీ కే తిరు మలేశ్వరరెడ్డి శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. హెడ్‌కాని స్టేబుళ్లు అంకోజీ, నారయ్య సైదాపురం స్టేషన్, గురుమూర్తి, రాజు కొడవలూరు, వెంకటేశ్వర్లు అల్లూరు, స్వరూప్‌కుమార్ ఇందుకూరుపేట, పెంచలయ్య నెల్లూరు సంతపేట, అశోక్ కుమార్ నెల్లూరు చిన్నబజార్ పోలీస్‌స్టేషన్‌కు బదిలీ అయ్యారు.